

## నేడు కాటారంలో సీఎం సభ

**విజయవంతం చేయండి**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్**

2లో

కమాన్ పూర్, ఏప్రిల్ 19(విజన్ ఆంధ్ర)




ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

సోమవారం 20-04-2026 పేజీలు : 08




# డంపింగ్ యార్డ్‌కు.. పెద్ద పట్నాలు



అబద్దాలు, మోసాలు చేసే వారినే ప్రజలు నమ్ముతారని బహిరంగంగా ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ అబద్దాల పునాదులపైనే ముఖ్యమంత్రి అయ్యారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘాటుగా విమర్శించారు.

కరీంనగర్ బ్యూరో చీఫ్, విజన్ ఆంధ్ర:

5లో

# రేవంత్ అభినవ గోబెల్స్

# అబద్దాల పునాదులపైనే సీఎం: బండి

## హిందూ ధర్మ రక్షణ ధ్యేయంగా ముందుకు సాగాలి

కరీంనగర్ బ్యూరో చీఫ్,
విజన్ ఆంధ్ర:

హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని, హిందూ ధర్మ రక్షణ ధ్యేయంగా

5లో



ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



# నేడు కాటారంలో సీఎం సభ

**విజయవంతం చేయండి**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్**

**మొదటిపేజీ తరువాయి**

కమాన్ పూర్, ఏప్రిల్ 19(విజన్ ఆంధ్ర)

కాటారం మండలంలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ పిలుపునిచ్చారు. కమాన్పూర్ మండలంలోని కార్యకర్తలు, రైతులు, నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, కేసీఆర్ నిరంకుశ పాలనకు ప్రజలు చర్మ గీతం పాడి తెలంగాణ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కాటారంలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొననున్నారని అన్నారు. మంథని నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని మరిన్ని నిధులను మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేసి మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే ప్రధాన స్థానంలో నిలుపుతారని ఆయన అన్నారు. అభివృద్ధి పేరుతో నిర్వహించే ఈ సభలో ముఖ్యమంత్రితో పాటు ఇతర మంత్రులు పాల్గొంటారని, సభ జరిగే ముందు మేడిగడ్డ ప్రాజెక్టుని సందర్శిస్తారని అన్నారు. అనంతరం సభలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని, వచ్చే జనవరి వరకు కాళేశ్వరం ప్రాజెక్టుకు పూర్తి స్థాయి మరమ్మత్తులు చేసి వ్యవసాయానికి సరిపడా నీరు అందిస్తారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్యాల తిరుపతి, గడప కృష్ణమూర్తి, భూంపల్లి రాజయ్య, దాసరి గట్టయ్య, మల్యాల మల్లేష్, నగునూరి నర్సయ్య, యూసుఫ్ లల్లు, కొంతం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు చేయూతగా వాసవి ఆలయానికి స్టీల్ సామగ్రి విరాళం




రాయికల్ ఏప్రిల్ 19(విజన్ ఆంధ్ర):

పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంకు ఇటిక్యాల వాస్తవ్యులు, కీర్తిశేషులు చౌడారపు భూమయ్య--కిష్టూబాయి జ్ఞాపకార్థం వారి మనుమలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టీల్ సామగ్రిని విరాళంగా అందజేశారు.దేవాలయంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత చర్యలను ప్రోత్సహించేందుకు 100 స్టీల్ ప్లేట్లు , 50 స్టీల్ గ్లాసులు, 3 స్టీల్ టేబుళ్లు,1 బీరువాను సమర్పించారు.ఈ సందర్భంగా చౌడారపు రాజు--గంగాభవాని, చౌడారపు శ్రీధర్--అపర్ణ, చౌడారపు చంద్రశేఖర్--శ్వేత, చౌడారపు కిరణ్--పావని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, సమాజ సేవతో పాటు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు.దేవాలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించి, వారి సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.



## మల్యాల గడ్డపై ఆధ్యాత్మిక చైతన్యం.. ఘనంగా ‘హిందూ సమ్మేళనం

మల్యాల, ఏప్రిల్ 19 (విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించబడింది. చిలుకూరు బాలాజీ దేవస్థాన అర్చకులు సురేష్ ఆత్మరాం మహారాజ్ దివ్య పర్యవేక్షణలో జరిగిన ఈ సమ్మేళనానికి భక్తులు, హిందూ ధర్మ అభిమానులు వేలాదిగా తరలివచ్చారు,సమ్మేళనానికి ముందు మండల కేంద్రంలో మహిళలు ఎర్రటి చీరలు ధరించి, కాషాయ కండువాలతో నిర్వహించిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ వీధులన్నీ కాషాయ తోరణాలతో, భక్తి నినాదాలతో మారుమోగాయి.?వేదికపై ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ఆత్మారాం సురేష్ ఆత్మారాం మహారాజ్ ప్రసంగిస్తూ.. హిందూ ధర్మ గొప్పతనాన్ని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. భావితరాలకు మన సంస్కృతిని అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.?కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేసిన భక్తి పాటలు, నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. వేదికపై నిర్వహించిన పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు భక్తులలో చైతన్యాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో స్థానిక హిందూ ధర్మ సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువత పాల్గొన్నారు

## శ్రీరాముడిపై ప్రకాష్ రాజ్వాక్యాల్ని ఖండించిన

**భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు**



జగిత్యాల ఆర్ సి ఏప్రిల్ 19( విజన్ ఆంధ్ర )

ఇటీవల ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ ప్రకాష్ రాజ్ అనే సినీ నటుడు మతం మారిన క్రైస్తవుడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది దైవంగా పూజించే శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేయ డం సహించలేనిదని, శ్రీరాముడు ఉత్తర భారతదేశానికి చెందిన వాడని రావణుడు దక్షిణ భారతదేశానికి చెందిన రాజని రావణుని తోటలోని పండ్లను శ్రీరాముడు దొంగలించడం వల్లనే వీరి మధ్య యుద్ధం జరిగిందని నీచంగా మాట్లాడాడని గతంలో కూడా హిందూ ధర్మం దేవతల పట్ల ఇలాంటి దూషణలే చేశాడని దేశాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం ఈ నీచునికి అలవాటని ఇలాంటి దేశద్రోహులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

## దేవాలయానికి సీసీ కెమెరాలు బహుకరణ.



వీణవంక: ఏప్రిల్ 20, విజన్ ఆంధ్ర

మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ దేవాలయానికి 20వేల రూపాయల విలువగల సీసీ కెమెరాలు దేశాయి పల్లి గ్రామవాస్తవ్యులు కీర్తిశేషులు మంద మధుసూదన్ రెడ్డి వీణవంక మండల మొదటి (మాజీ) ఎంపీపీ జ్ఞాపకార్థం వారి కుమారుడు మంద రాంరెడ్డి 20వేల రూపాయల విలువగల 5 సీసీ కెమెరాలు బహుకరణ చేసి తనే స్వయంగా ఫిటింగ్ చేసి మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మేకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ మంద మధుసూదన్ రెడ్డి వీణవంక మండల మొదటి ఎంపీపీగా తన సేవలు మండలం ప్రజలకు అందించినారని వారి రాజకీయ జీవితాన్ని మొత్తం ప్రజలకే అంకితం చేసారని తన సేవలను గుర్తు చేసుకున్నారు.వారి జ్ఞాపకార్థం సీసీ కెమెరాలు బహుకరణ చేసిన వారి కుమారుడు మంద రాంరెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,సీసీ కెమెరాల దాత మందరాంరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ముద్దసాని బిక్షపతి,అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, మేకల తిరుపతిరెడ్డి,దూలం కిరణ్,కర్రె స్వామి, కర్రె కిష్టయ్య,ముద్దసాని కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభం



విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 17:

మండల కేంద్రంలో హెల్పింగ్ స్క్వాడ్ స్నేహితుడి జ్ఞాపకార్థం, మల్లాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హెల్పింగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో స్నేహితుడి జ్ఞాపకార్థం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం చాలా మంచి ఆలోచన అని యువకులు ఇలాగే ముందు ముందు సేవా కార్యక్రమాలు చేస్తూ మల్లాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోవాలని కోరారు. యువకులకు ఎలాంటి అవసరాలు ఉన్న నేను మా పాలకవర్గం ఎప్పుడు అండగా ఉంటామని సర్పంచ్ లక్ష్మణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏ ఈ సిరిపురం సంతోష్,ఉపసర్పంచ్ సోమ రెడ్డి, వార్డు సభ్యులు ముష్కరి రమేష్,మహమ్మద్ షబ్బీర్,ఏనుగంటి నరేష్,ముత్యాల గంగా రాజం,భుక్యా శేఖర్,మొరపు గంగారాజం, అల్లె లత, కదుర్క లక్ష్మి, ముష్కరి రాకేష్ సామాజిక కార్యకర్త ఏవిఆర్ ,సిరిపురం రవీందర్ పెంబి విద్యాధర్, రెవెల్లి నవీన్, పల్లె మధు, వసంత్, మెట్టు బాబు, ముద్దం శ్రవణ్,ముచుకుర్తి హరిష్, రఘు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
సోమవారం, 20.04. 2026

# మోదీ సర్కార్ బండారం బయటపెట్టిన మక్కాన్ సింగ్



**దక్షిణ భారతదేశంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష**
**బిల్లు పేరిట దక్షిణాది గొంతు నొక్కే కుట్ర**
**డీలిమిటేషన్ బిల్లు ఉత్తరాదికి లాభం**
**ప్రధాని మోదీ ప్రజలను మోసం చేస్తున్నారు**
**చరిత్రలో నిలిచిపోయేలా విపక్షాల పోరాటం**
**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 19 (విజన్ ఆంధ్ర)

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అహంకారంతో దేశాన్ని పాలిస్తోందని, ప్రజాస్వామ్య విలువల కంటే అధికార దాహానికే వారు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. లోక్‌సభ సాక్షిగా దక్షిణ భారతానికి జరుగుతున్న అన్యాయాన్ని తాము ధైర్యంగా తిప్పికొట్టామని, డీలిమిటేషన్ బిల్లు విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయాలు కేవలం ఉత్తరాది రాష్ట్రాలకే లాభదాయకంగా ఉండి, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయని ఆయన ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని, దీనిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదని పేర్కొన్నారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై స్పందిస్తూ, ఇది కేంద్రం తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలకు ప్రజలు, ప్రతిపక్షాలు ఇచ్చిన తీర్పు అని ఆయన అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని, దేశ ప్రజలను పదేపదే మోసం చేస్తున్నారని, మాట తప్పి మడమ తిప్పడంలో ఆయన ముందుంటున్నారని మక్కాన్ సింగ్ ధ్వజమెత్తారు. బీజేపీ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యమవుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకే కేంద్రం ప్రాధాన్యత ఇస్తుందని, భవిష్యత్తులో బీజేపీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. ఈ మీడియా సమావేశంలో మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, కార్పొరేటర్ ముస్తఫా, గుండేటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి

**- సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్**

విజన్ ఆంధ్ర, హుజురాబాద్ ( ఏప్రిల్ 19)

ఆదివారం రోజున స్థానిక హుజురాబాద్ సిఐటియు మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం దానిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీకార్మికులను మోసంచేస్తున్నాయని, పత్రికలు వివిధ ఛానల్ ద్వారా ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా దేశవ్యాప్తంగా అంన్ స్కిల్డ్ వర్కర్ కు దినసరి వేతనం 783, సెమీస్కిల్డ్ వర్కర్ కి 868 రూపాయలు, స్కిల్డ్ వర్కర్ కి 954 రూపాయలు అలాగే హై స్పీడ్ వర్కర్ కి 1035, అమలు చేయాలని, కేంద్రం తీసుకొచ్చిన కార్మిక 4 లేబర్ కోడ్లచట్టం ద్వారా, అమలవుతాయని, దేశంలోని కార్మిక వర్గానికి మేలు జరుగుతుందని ఒక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ఆర్ బాట ప్రచారాలు చేసిన ప్రభుత్వాలకు ఇచ్చే 9500 వేతనాలు కూడా ప్రతి నెల ఇవ్వకుండా కుటుంబాలు గడవలేని దీనస్థితిలో ఉన్న పంచాయతీ కార్మికులను అడిగితే తెలుస్తుంది రాష్ట్ర ప్రజా పరిపాలన, మోడీ వచ్చేదిన్ దొంగు దొంగే అన్నట్లుగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న విధానాలతో కార్మికుల కొనుగోలు శక్తి పడిపోయి కనీస వేతనాలు అందక కుటుంబాలు పోషించుకోవడం దుర్భరమైన పరిస్థితులు దాపరించాయని, మోసపూరిత ప్రకటనతో కార్మికులనుమభ్యపెడుతున్నాయని ప్రభుత్వాలు కార్మికులందరు ఐక్యమై పోరాటాలు నిర్వహిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చొప్పదండి బిక్షపతి, మరలమరి రవి ఆకునూరి సుధాక ర్ పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండలంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటన

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్

ముస్తాబాద్ మండలంలో ఈ రోజు (20-04-2026, సోమవారం) ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కె.కె. మహేందర్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 9:00 గంటలకు ముస్తాబాద్ పట్టణంలోని పురాతన వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన పూజ కార్యక్రమంలో వారు పాల్గొంటారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు మండలంలోని నామాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇరిగేషన్ గెస్ట్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాలకు మండల, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల రాజు కోరారు

## అంజన్న సన్నిధిలో కుటుంబ సమేతంగా సి.ఐ.సి. జి. చంద్రశేఖర్ రెడ్డి

మల్యాల, ఏప్రిల్ 19 (విజన్ ఆంధ్ర):



తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ జి. చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి క్షేత్రానికి చేరుకున్న ఆయనకు, ఆలయ అధికారులు మరియు అర్చకులు సంప్రదాయబద్ధంగా 'పూర్ణకుంభం'తో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు కపిందర్ స్వామి కమిషనర్ గారిని శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.?ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నరేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## కేసీఆర్‌సభను విజయవంతం చేయాలి : బీఆర్ఎస్ నాయకులు మేడిపల్లి వివేక్ రెడ్డి .

వేములవాడ ఆర్ సి ఏప్రిల్ 19 (విజన్ ఆంధ్ర)



ఏప్రిల్ 20వ తేదీన నిర్వహించనున్న జగిత్యాల లో జరుగనున్న కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు మేడిపల్లి వివేక్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్లలో ఆదర్శవంతమైన పాలన అందించారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష ను నెంవేర్చడానికి బీఆర్ఎస్ పార్టీని స్థాపించి అనేక పోరాటాలు చేసి తన ప్రాణాలను పణంగా పెట్టి , అమరవీరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ గొప్ప పరిపాలనాదక్షుడని పేర్కొన్నారు . కేసీఆర్ విజన్ దేశానికే ఆదర్శమని కొనియాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభ అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం వణికిపోతుందని వివరించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఇచ్చిన హామీల గురించి నిలదీస్తే బీఆర్ఎస్ నాయకులను వేదింపులకు గురిచేస్తూ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు మళ్లీ సంతోషంగా ఉండాలంటే రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలిపారు. సభా ప్రాంగణానికి ప్రజలు తరలిరాకుండా రోడ్డును తవ్వి ఆటంకం కలిగించేలా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే వికృత చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
సోమవారం, 20.04. 2026

# జగిత్యాలలో ఘనంగా హిందు సమ్మేళనం






జగిత్యాల, ఏప్రిల్19, (విజన్ ఆంధ్ర )

జగిత్యాల పట్టణంలో గణేష్ నగర్ ఎల్ జి గార్డెన్స్,విద్యానగర్ రామాలయం వద్ద బస్తి హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది ఈ బస్తి హిందు సమ్మేళనం కార్యక్రమంలో హిందూ సమాజం యొక్కఐక్యతను,సంస్కృతిని చాటిచెప్పేలా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, హిందూ బంధువులతో ప్రాంగణమంతా కాషాయమయమై ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఎల్జీ గార్డెన్స్ లో జరిగిన హిందు సమ్మేళనము కార్యక్రమంలో భార్గవి కల్యాణి ముఖ్య అతిథిగా హాజరు అయి మాట్లాడుతూదేశం అభివృద్ధి పథంలో పయననించలంటే హిందువులందరూ కులమతాలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలి. హిందూ సమాజం ఎంత పటిష్టంగా ఉంటే దేశం అంత సురక్షితంగా ఉంటుంది అని భార్గవి కళ్యాణి స్పష్టం చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల వ్యక్తిలో ధైర్యం, క్రమశిక్షణ వంటి ఉన్నత గుణాలు పెంపొందుతాయని ఆమె వివరించారు.విద్యానగర్ రామాలయంలో జరిగిన బస్తి హిందు సమ్మేళనము లో డాక్టర్ శిల్పా దీదీ ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో శిల్పా దీది మాట్లాడుతూ సంస్కృతే మన జీవన నాడి హిందూ ధర్మం కేవలం ఒక మతం కాదని, అది ఒక ఉన్నతమైన జీవన విధానమని పేర్కొన్నారు.ఈ బస్తి హిందు సమ్మేళనములలోపట్టణంలో ని హిందూ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సంఘీభావాన్నిప్రకటించారు.రానున్న రోజుల్లో ప్రపంచమంతా హిందుత్వం వైపు, భారతీయ ధర్మం వైపు చూస్తుందని వక్తలు ధీమా వ్యక్తం చేశారు.ప్రజల భాగస్వామ్యంతో జగిత్యాల హిందూ సమ్మేళనం చరిత్రలో నిలిచిపోయేలావిజయవంతమైందిఎల్జీ గార్డెన్స్ లో జరిగిన బస్తి హిందు సమ్మేళనం లో ప్రముఖ నృత్య దర్శకురాలు యమున వద్ద శిక్షణ పొందిన చిన్నారుల నృత్య ప్రదర్శన ఆహు తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ గోవిందు పల్లె బస్తి హిందూ సమ్మేళన అధ్యక్షుడు వంగల భాస్కరాచారి,ముఖ్యఅతిథి కొత్తకొండ శివానంద చార్య, వక్త భానుచందర్, మహిళా వక్తభార్గవి కళ్యాణి, కార్యదర్శి మా నాల కిషన్, అద్వైత శ్రీ చక్రపీఠం శ్రీ పాద లక్ష్మీ నరసింహ శాస్త్రి, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం పాల్గొన్నారు. బస్తీ ప్రజలతో ఎల్జీ గార్డెన్ ఫంక్షన్ హాల్ ,ఏడ్ల అంగడి రామాలయం ప్రాంతాలు కిక్కిరిసి పోయి హిందువుల ఐక్యతను చూపించాయి.చివరగా ఐక్యమత్యమే మహాబలమని, హిందూ సమాజం యొక్క శక్తిని చాటిచెప్పే ఇలాంటి సమ్మేళనాలు రాష్ట్ర స్థాయిలో జరిపి మరింత చైతన్యాన్ని నింపుతాయని సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం ,నిర్వాకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానంతరం వచ్చిన వారందరికీ, అల్పాహారం, భోజనం నిర్వాకులు ఏర్పాటు చేశారు

# ఇల్లందకుంట మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బందికి సన్మానం

ఇల్లందకుంట

ఇల్లందకుంట మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఫైర్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అగ్నిప్రమాదాల సమయంలో అప్రమత్తంగా స్పందిస్తూ సేవలు అందిస్తున్న వారి సేవలను కొనియాడుతూ క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఫైర్ సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం పనిచేస్తున్నారని, వారి సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఫైర్ సిబ్బందికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ అధ్యక్షుడు కండెం వేణు కార్యదర్శి చిదురాల వెంకటేశ్వర్లు కోశాధికారి గుండా అన్వేష్ మరియు కండెం శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# హుజురాబాద్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా మల్లన్న పట్నాలు

మొదటిపేజీ తరువాయి



- పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

విజన్ ఆంధ్ర,హుజురాబాద్ (ఏప్రిల్ 19)

హుజురాబాద్‌లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఐలోని మల్లన్న దేవాలయం సమీపంలో భారీగా మల్లన్న పట్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రజలకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..మల్లన్న దేవాలయం పవిత్రతకు భంగం కలిగే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అసలు అంగీకరించలేము. ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు దుర్వాసన, కాలుష్యం పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. భూగర్భ జలాలు కలుషితం కావడంతో పాటు పంట భూములు దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. పశువుల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుంది.” అని అన్నారు.అదేవిధంగా మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, దేవాలయ పవిత్రత అన్నీ ముఖ్యమైనవి. ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. అవసరమైతే ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున



ఆందోళనలు చేపడతాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, రైతులు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు



## ఇండియా కూటమి వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మల దహనం

మేడిపల్లి / భీమారం, ఏప్రిల్ 19 ( విజన్ ఆంధ్ర) :

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు, అడ్డంకులు సృష్టిస్తున్న కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి వైఖరికి నిరసనగా బిజెపి మేడిపల్లి మండల అధ్యక్షుడు చిట్యాల సురేష్, భీమారం మండల అధ్యక్షుడు శివ కుమార్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. మహిళలకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్, ఇండియా కూటమి అడ్డుకోవడం మహిళలపై వారి కపట ప్రేమను బయటపెడుతోందని, మహిళల సాధికారతకు వ్యతిరేకంగా కూటమి వ్యవహరిస్తున్న తీరు ఆగ్రహానికి గురి చేసిందని ఈ సందర్భంగా దిష్టిబొమ్మలను దహనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి బీజేపీ సీనియర్ నాయకులు ధర్మరెడ్డి, ఎస్.ఎన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, గోస్కి మధు, మనోజ్ రెడ్డి, ఎంపీటీసీ రాజుచందా రమేష్, బత్తుల రమేష్,టివి గణేష్, అల్లే రాజేష్, అదే రమేష్, లింగం పేట రమేష్, లింగం గౌడ్, హనుమాన్ చారి, నరేందర్ రెడ్డీ, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు

మొదటిపేజీ తరువాయి

## అబద్ధాల పునాదులపైనే సీఎం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి “అభినవ గోబెల్స్”**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా**

**కరీంనగర్ బ్యూరో చీఫ్, విజన్ ఆంధ్ర:**

అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి అబద్ధాల పునాదులపైనే సీఎం అయ్యారు.అబద్ధాలతోనే మహిళలను వంచించారు. మహిళలందరికీ ప్రతినెలా రూ.2500లు ఇస్తానని మోసం చేశారు. తులం బంగారం, స్కూటీ పేరుతో నిలువునా ముంచారు. మహిళా బిల్లును అడ్డుకుని దక్షిణాదికి తీరని ద్రోహం చేస్తున్నారు.అబద్ధాలు, మోసాలనే ప్రజలు నమ్ముతారని చెప్పిన నాయకుడు రేవంత్ రెడ్డి. నిజం చెబితే తల వెయ్యి ముక్కలవుతుందనే శాపం రేవంత్ కు ఉన్నట్లుంది. కేసీఆర్ తరహాలోనే అబద్ధాలు, మోసాలతోనే పాలన కొనసాగిస్తున్నారు పార్లమెంట్ లో బిల్లును అడ్డుకుని దక్షిణాదికి తీరని ద్రోహం చేశారుఅబద్ధాలు, మోసాలనే నమ్ముకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి “అభినవ గోబెల్స్” అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. అబద్ధాలు, మోసాలు చేసే వారినే ప్రజలు నమ్ముతారని బహిరంగంగా ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ అబద్ధాల పునాదులపైనే ముఖ్యమంత్రి అయ్యారని విమర్శించారు. 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని, రాష్ట్రంలోని ప్రతి మహిళలకు ప్రతినెలా రూ.2500లు చెల్లిస్తామని, తులం బంగారం, స్కూటీ ఇస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక తూట్లు పొడిచారని మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆ ప్రకటనలోని అంశాలిలా ఉన్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజం చెబితే తల వెయ్యి ముక్కలవుతుందనే శాపం ఉన్నట్లుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తరహాలోనే దొంగ హామీలు, పచ్చి అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతూ పాలనను కొనసాగిస్తున్నారు. నిజాయితీగా పనిచేసే నాయకులపై బురద చల్లడం ఆయనకు అలవాటుగా మారింది. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లు ఆమోదం ద్వారా చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి రాష్ట్రానికి 50 శాతం ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెంచి



దక్షిణాదికి న్యాయం చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో పార్లమెంట్ లో బిల్లును ప్రవేశపెడితే ఇండీ కూటమి నేతలు బిల్లును అడ్డుకున్నారు. ఈ విషయంలో లేనిపోని విష ప్రచారం చేసి మహిళా బిల్లును అడ్డుకోవడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. డీలిమిటేషన్ తో దక్షిణాదికి నష్టం జరగబోతోందని తప్పుడు ప్రచారాలకు తెరదీసి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెరగకుండా కుట్రలు చేశారు. జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నది వాస్తవం. దీనిని ద్రుష్టిలో ఉంచుకునే మోదీ ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచడం ద్వారా దక్షిణాదికి మేలు చేయాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్ణయించి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడితే, ఇండీ కూటమి పేరుతో అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ఈ బిల్లును అడ్డుకోవడం ద్వారా రేవంత్ రెడ్డి తోపాటు తమిళనాడు సీఎం స్టాలిన్ సహా ఇండీ కూటమి నేతలు దక్షిణాదికి ఉన్న అవకాశాలకు గండికొట్టారు. దక్షిణాదికి తీరని నష్టం చేశారు. ముఖ్యంగా కుటిల రాజకీయాలతో మహిళల కలలను కల్లలు చేశారు. మహిళా బిల్లును అడ్డుకుని ఏదో సాధించామని సంబురాలు చేసుకుంటున్నారు. తెలంగాణ మహిళలతోపాటు దేశంలోని 70 కోట్ల మహిళలెవరూ ఇండీ కూటమి చేసిన అవమానాన్ని ఎన్నటికీ మర్చిపోరు. అతి త్వరలోనే రేవంత్ రెడ్డిసహా ఇండీ కూటమి నేతలు తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయం. మహిళలంతా ఏకమై రేవంత్ రెడ్డి సర్కార్ ను గద్దె దించడం తథ్యం. కాంగ్రెస్ చేసిన మోసాలను తెలంగాణలోని గ్రామగ్రామానికి తీసుకెళ్లేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఆధ్వర్యంలోని పార్టీ నాయకత్వం సిద్ధమవుతోంది.



## హిందూ ధర్మ రక్షణ ధ్యేయంగా ముందుకు సాగాలి.

హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని, హిందూ ధర్మ రక్షణ ధ్యేయంగా హిందూ సమాజం ముందుకు కొనసాగాలని హిందూ శ్రీశ్రీశ్రీ యోగేష్ ప్రభూజీ ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు భాగ్యనగరం స్వామీజీ పిలుపునిచ్చారు.ఆదివారం రోజున గిద్దెపెరుమాండ్ల మైదానం లో హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన స్వామీజీ మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలన్నారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ అఖిలభారతీయ కార్యాకారిణి సభ్యులు ఆదరనీయ భాగయ్య మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన అవసరమని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్. అని, దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు. సేవికా సమితి బాధ్యులు లెక్కల రమాదేవి మాట్లాడుతూ పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరూ పాటించాలని తెలిపారు. సమ్మేళనంలో పాఠశాల విద్యార్థులచే వేయబడిన నాటికలు, సాంస్కృతిక నృత్యాలు , సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తో, భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా ,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్ష, కార్యదర్శులు మిర్యాల నర్సింహారెడ్డి , రావుల శ్రీనివాస్ లతోపాటు రాంపూర్ బస్తీ లోని కోతిరాంపూర్, కట్టారాంపూర్, అలకాపూరి కాలనీ మరియు పోచమ్మ వాడ హిందూ బంధువులు పాల్గొన్నారు.

**కాపు వాడ బస్తీ హబస్తీసమ్మేళన ఆహ్వాన పోస్టర్ ..**

ఈనెల 27న కరీంనగర్ పట్టణం కాపు వాడ, మారుతి నగర్ బస్తీలో జరిగే హిందూ సమ్మేళన ఆహ్వాన పోస్టర్ ను ఆదివారం రోజున ఆవిష్కరించారు. హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని శ్రీ మాత అమ్మ భవాని హిందూ సమితి అధ్యక్షులు ధనపురి సాగర్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షుడు యంసని అశోక్ కార్యదర్శి మ్యాడశీ కిరణ్ కోశాధికారి రావికంటి సత్యనారాయణ బస్తీకి చెందిన వివిధ కుల సంఘల పెద్దలు,35 36 డివిజన్ కార్పొరేటర్ లు సాధవేణి సుజాత శ్రీనివాస్, తోట అనిల్,వివిధ క్షేత్రాల నాయకులు ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు